وَمَآ اَدۡرٰىكَ مَا هِيَهۡ ۝١٠
**10**. మరియు అది ఏమిటో నీకేం తెలుసు?

نَارٌ حَامِيَةٌ ۝١١
**11**. అదొక భగభగమండే అగ్ని (గుండం).[1]

## 102. సూరహ్ అత్-తకాసు'ర్

سُوۡرَةُ التَّكَاثُرِ

అత్-తకాసు'ర్: పేరాస, Greed for more, The Piling up. ఇది మొదటి మక్కా కాలపు సూరహ్. ఇది మానవుని ఎడతెగని పేరాసను ఖండిస్తోంది. ఇందులో **8 ఆయతులు** ఉన్నాయి.

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ

**అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో**

اَلۡهٰكُمُ التَّكَاثُرُ ۝١
**1**. (ఇహలోక) పేరాస మిమ్మల్ని ఏమరుపాటులో పడవేసింది;[2]

حَتّٰى زُرۡتُمُ الۡمَقَابِرَ ۝٢
**2**. మీరు గోరీలలోకి చేరేవరకు.[3]

كَلَّا سَوۡفَ تَعۡلَمُوۡنَ ۝٣
**3**. అలాకాదు! త్వరలోనే మీరు తెలుసు కుంటారు.

ثُمَّ كَلَّا سَوۡفَ تَعۡلَمُوۡنَ ۝٤
**4**. మరొక సారి (వినండి)! వాస్తవంగా, మీరు అతిత్వరలోనే తెలుసుకుంటారు.[4]

كَلَّا لَوۡ تَعۡلَمُوۡنَ عِلۡمَ الۡيَقِيۡنِ ۝٥
**5**. ఎంతమాత్రము కాదు! ఒక వేళ మీరు నిశ్చితజ్ఞానంతో తెలుసుకొనిఉంటే (మీ వైఖరి ఇలా ఉండేది కాదు).

لَتَرَوُنَّ الۡجَحِيۡمَ ۝٦
**6**. నిశ్చయంగా మీరు భగభగ మండే నరకాగ్నిని చూడగలరు!

ثُمَّ لَتَرَوُنَّهَا عَيۡنَ الۡيَقِيۡنِ ۝٧
**7**. మళ్ళీ అంటున్నాను! మీరు తప్పక దానిని (నరకాగ్నిని) నిస్సంకోచమైన దృష్టితో చూడ గలరు!

---

**1**. 'హామియతున్: నరకాగ్ని. మానవులు రగిల్చే అగ్నికంటే నరకాగ్ని డెబ్భైరెట్లు అధికంగా మండుతూ ఉంటుంది, ('స. బు'ఖారీ, 'స. ముస్లిం).

**2**. అల్హా (యుల్హీ): ఏమరుపాటులో వేసింది. తకాసు'రున్: ఎక్కువ పొందాలనే పేరాస అంటే ధనధాన్యాల కొరకు, పిల్లల కొరకు, బలం, ప్రభుత్వం పేరు ప్రతిష్ఠల కొరకు చేసే పేరాస.

**3**. ఆ పేరాస కోసం ప్రయత్నిస్తూనే మీరు గోరీలలోకి చేరిపోతారు.

**4**. ఈ పేరాస మంచిది కాదని.

ثُمَّ لَتُسْـَٔلُنَّ يَوْمَئِذٍ عَنِ النَّعِيمِ ۝

8. అప్పుడు, ఆ రోజు మీరు, (ఈ జీవితంలో అనుభవించిన) సౌఖ్యాలను గురించి తప్పక ప్రశ్నించబడతారు![1]

سُورَةُ العَصْرِ

## 103. సూరహ్ అల్-'అ'స్ర్

అల్-'అ'స్ర్: The Time, కాలం. దీనిపేరు మొదటి ఆయత్ నుండి తీసుకోబడింది. ఇది మొదటి మక్కా కాలపు సూరహ్. చెడుకు పర్యవసానం చెడు. గడిచిపోయిన కాలం మళ్ళీ చేజిక్కదు. కావున విశ్వసించి, సత్కార్యాలు చేస్తూ, సత్యాన్ని మరియు సహనాన్ని పాటిస్తూ ఒకరికొకరు బోధించుకునే వారే సాఫల్యం పొందుతారు. ఇది **3** ఆయతులు ఉన్న 3 సూరహ్‌లలో ఒకటి.

بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۝

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

وَالْعَصْرِ ۝

1. కాలం ('అ'స్ర్) సాక్షిగా![2]

اِنَّ الْاِنْسَانَ لَفِيْ خُسْرٍ ۝

2. నిశ్చయంగా మానవుడు నష్టంలో ఉన్నాడు![3]

اِلَّا الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ وَتَوَاصَوْا بِالْحَقِّ ۙ وَتَوَاصَوْا بِالصَّبْرِ ۝

3. కాని విశ్వసించి, సత్కార్యాలు చేసేవారు మరియు ఒకరికొకరు సత్యాన్ని బోధించుకునే వారు మరియు ఒకరికొకరు సహనాన్ని (స్థైర్యాన్ని) బోధించుకునే వారు తప్ప![4]

---

1. అప్పుడు అల్లాహ్ (సు.తా.) అనుగ్రహాలను ధనసంపత్తులను మంచికొరకు ఉపయోగించిన వారు స్వర్గవాసులవుతారు. వాటిని దుష్టప్రయోజనాలకు వినియోగించిన వారు నరకాగ్ని పాలవుతారు.
2. అల్లాహ్ (సు.తా.) తాను కోరిన దాని సాక్ష్యము తీసుకుంటాడు. కాని మానవుడు అల్లాహ్ (సు.తా.) తప్ప మరెవ్వరి సాక్ష్యం తీసుకోరాదు.
3. ఆ మానవుడు, ఎవడైతే విశ్వసించడో మరియు సత్కార్యాలు చేయడో. తన కాలాన్ని వృథా కాలక్షేపంలో, నిషేధించిన పనులు చేయటంలో పేరాసతో గడుపుతాడో! అలాంటి వాడు పరలోకంలో నరకాగ్నికి ఇంధనం అవుతాడు.
4. ఇలాంటి నష్టం నుండి తప్పించుకోగల వారు ఎవరంటే: ఒకే ఒక్క ఆరాధ్యుడైన అల్లాహ్ (సు.తా.)ను విశ్వసించి సత్కార్యాలు చేసేవారు మరియు అల్లాహ్ (సు.తా.) ఆదేశాలను పాటించేవారు, అల్లాహ్ (సు.తా.) నిషేధించిన వాటినుండి దూరంగా ఉండేవారు, కష్టకాలంలో సహనం వహించి, సత్యధర్మ ప్రచారం చేస్తూ ఉండేవారు.